ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 7-2-1971

ఆందోళికలూ-శాపగ్రస్తులూ

పార్వతీశం విసురుగా అన్నాడు. "ప్రేమించడానికి చాలా నేర్పు ఉండాలి."

"నాకు యీ కాలం ప్రేమపీద అట్టే నమ్మకంలేదు." అన్నాడు వెంకటేశం"

"చలేరా లోకంలో అందరూ నీ నెర జాణ లాంటివాళ్లే వుంటారేమిట," వాళ్ళ మాటలకు రాజారావు ముఖం చిన్నబుచ్చుకోవడం చూసి నేనే అన్నాను

దాల్లో నడుస్తున్నప్పుడు అమ్మాయిలను చూసి వీళ్ళు పైవిధంగా వాగటం నాకు రుచించలేదు తాను అందగాడని కూడా పార్వతీశం నమ్మకం విధిలో నడుస్తున్న ప్రతిఅమ్మాయీ తనను తప్పకుండా చూస్తుందని.తనందే అమ్మాయిలు పడి చస్తారని అడిగాక తాను కేవలం అమ్మాయిలను ప్రేమించడానికే పుట్టానని అతడి అహంకారాలూవుంది

"ఒరే నన్నాసీ! ప్రేమించడమెలాగో నీకు తెలుసా?" హోటల్లో కాఫీతాగుతుండగా పార్వతీశం అడిగేడు.

ఏమనాలో తోచలేదు. మాయింటికడుతుగావుండే రాజ్యం నన్ను వదే వదే కూస్తుంది. వాళ్ళ దాబామీద నిల్చుని అమర్యాదగా సారినవ్వింది కూడాను. అది ప్రేమని ఎలా నిర్ణయించుకోవాలి? ఓసారి ఆ అమ్మాయి మా యిల్లొకివస్తే "మాదమ్మా ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళకూడదు. ఫలానా అమ్మాయి తిరుగుబోతు అని ఎవరేనా అన్నారంటే మీవాళ్ళు నీకు సంబంధాలు చూడలేక అవస్థపడాలి. మెత్తగా చివాట్లుపెట్టి ఆ పిల్లను సాగనంపింది మా అమ్మ. ఆ సమయంలో అమ్మ మీద కోపమొచ్చిన మాట నిజమే కాని, తీరిగ్గా ఆలోచిస్తే తెలిసింది ఆడపిల్లకు పెళ్ళి చేయడం ఎంత తెలికో అని.

పార్వతీశం నాకు స్నేహితుడు నేనూ అతను ఎన్నో విషయాల్లో నమవుజ్జీవులమే అని చెప్పుకోవాలి కాని రొమాన్స్‌లో మాత్రం వాడికి వందమార్కులైతే నాకు అయిదుకూడా రావు శ్రీ కృష్ణ పరమాత్మతో పోటీ చేయాలని వాడి ఏకైకవాంఛ

అతడి మహాపురుషుడైన పార్వతీశం చేసిన ప్రశ్నకు నేను తొందరగా జవాబియ్యలేక పోయాను.

'నీకీజన్మలో తెలీదు' హేళనగా నవ్వి "లలితను" చేజిక్కించుకున్నాను. పెద్ద కార్య సాధకుడి పోజు పటిసి అన్నాడు 'ఎలా' అని అడుగుతానని వాడు ఊహించి ఉంటాడు. ఆ కుతూహలం వాడి మొహంమీద స్పష్టంగా కనిపిస్తూనేవుంది

నేనేమీ అడగలేక పోయేసరికి నిరుత్సాహపడిపోయాడు లావుంది మొహం ముడిచేసుకున్నాడు. ప్రేమించడం నాకీ జన్మలో తెలీదాయె నేనెందుకు అడగాలి.

ముఖ్యమైన విషయం ఏమిటంటే లలిత అనబడే త్రిలోక సుందరికైన ఎలాంటి వార్తలు ప్రచారంలో ఉన్నాయో నాకు తెలుసు కాని సినిమాల్లో కనిపించే జిన లోల్లా బ్రిగేడా కాకెర్టరుకు ప్రతిరూపంగా ఆమెను వూహించుకున్నా ఫరవాలేదు. అలాంటి లలితాదేవి వీడిని వల్లో వేసుకుందో లేక వీడే ఆమె వలలో పడ్డాడో

కథానిక

తెలీదు కాని వీళిద్దరు ప్రేమికులు అయ్యారని తెలుసుకోగలిగాను

ఇదికూడా మామూలు ప్రేమేనా లేక పెళ్ళిలాంటి ఆలోచనలు పెట్టుకున్నారా? రాజారావు వెంటనే అడిగేశాడు. ఆడవాళ్ళను పార్వతీ ఏ మనస్తత్వంతో ప్రేమిస్తాడో మా అందరికి బాగా తెలుసు కాబట్టి వాడి ప్రశ్నలో అనభ్యత తోచలేదు.

"పిచ్చిరాజా, పెళ్ళి ఆదర్శప్రేమకు అందుబాటులో వుండదు. అంతేకాదు. పెళ్ళిని దైవమే నిర్ణయిస్తాడని నీకు తెలియదూ?" పార్వతీశం జవాబిచ్చాడు.

"నువ్వీజన్మలో బాగుపడవు" వెంకటేశం తన హృదయంలో దాచుకున్న నీసుమెత్తు అసూయను బయటపెట్టేశాడు.

అందరం ఒక్కచోట చదువుకున్నాం, పెరిగాము. చదువుకునే రోజుల్లో మాజట్టును చూస్తే విన్‌సాల్ లాంటి మహాధి తెలీదు కాని పీళిద్దరు ప్రేమికులు అయ్యారని తెలుసుకోగలిగాను

ఇదికూడా మామూలు ప్రేమేనా లేక పెళ్ళిలాంటి ఆలోచనలు పెట్టుకున్నావ

ఆందోళికలూ-శాపగస్తులూ

(శివ పేజీ తరువాయి)

లలిత కంఠం.

"ఏం ఫరవాలేదు." డాక్టరమ్మగారు మాటా యిచ్చారు

లలిత వెళ్ళిపోయాకనే మా అమ్మగారు లోపలికి వెళ్ళారు ఇది జరిగిన నెలరోజుల తరువాత పార్వతీశం అన్నాడు "లలితను వేధిస్తుంచుకున్నాను" అని

లలిత యింట్లో మగదిక్కులేదు ఏ ఉద్యోగం లేకుండా తల్లిని పోషిస్తూ తను బ్రతుకగలుతుందంటే ఆమె ఏలాంటి పరిస్థితుల్లో వుందో వూహించవచ్చు.

ఆమె మగవాళ్ళతో నేతప్ప ఆడవాళ్ళతో స్నేహం చేయదు. బ్రహ్మచారులు ఆమె అనుగ్రహం కోసం ప్రాకులాడుతారు. కార్యాలు పుట్టింటికి వెళ్ళిన వారు ఆమె యింటికి తరచూ వెళ్ళివస్తారు ఉన్న రాజకీయనాయకుల కార్లు లలిత యింటిముందు తరుగుగా నిల్చుంటాయి

ఆమె రౌడీలతో స్నేహం చేయగలదు. మంచి వాళ్ళతోనూ నేస్తం కట్టగలదు. అందరినీ ప్రేమగా ఆదరిస్తుంది- చిన్న పెద్ద భారతమ్యం లేకుండా సర్వజనాన్ని ఒకేరీతిగా, ఒకే ప్రేమలో గౌరవిస్తుంది.

లలిత తన వ్యక్తిత్వాన్ని చంపుకునే ముందు మంచి సంప్రదాయమైన కుటుంబానికి చెందినదే ఆమెతండ్రి పోవటంతో పరిస్థితులు కోర్టువరకు వెళ్ళి ఆస్తిపాసులు కాకిల్లవాళ్ళకు వడ్డీ వ్యాపారస్తులకు సంక్రమించాయి. అన్నయ్య లిద్దరూ మంచి పలుకుబడిగల ఉద్యోగాల్లోవుంటూ తెచ్చుకున్నది తమ భార్యాబిడ్డల పోషణకే సరిపోదని, అప్పులపాలైనా అస్తిపాస్తులనూ రోగిష్టి తల్లినీ వెళ్ళి కావలిసిన చెల్లెల్ని వదలి మళ్ళీ కనిపించకుండా వెళ్ళిపోయారు

ఆమె గత జీవితం ఎలావున్నా యింతకంటే మంచిగా జీవించే అవకాశాలు చేతిలోవుండికూడా వినియోగించుకోలేకపోయింది అనుభవం లేక చెడిపోయిందను కోవాలి

పార్వతీశం ఎన్నో అనుభవాలు పొందాడు. నేలరాలి వాడిపోతున్న పుష్పాన్ని పూజా పుష్పంగా భ్రమిస్తున్న వాడిని తలుచుకుంటే నా మనస్సంతా వాడిపైన సానుభూతితో నిండుకుపోయింది.

నాలుగు రోజుల తరువాత పార్వతీశం కన్పించాడు. తాను పతనమవుతున్నాననే యోచన వాడికింకా రానట్టుగానేవుంది

"ఉద్యోగం పట, ఎంతవరకు సాధించావు" వాడే ప్రశ్నించాడు

నా భవిష్యత్తును యోచించగలిగే వీడు తన గురించి ఆమాత్రం తెలుసుకోలేకపోతున్నాడంటే నాకు బాధ్ అశ్చర్యం వేసింది

"మామూలే యింటర్వ్యూలు, అప్లికేషన్లు రోజు చింకి చెప్పులు". నిరుద్యోగిగా అనుభవిస్తున్న అవస్థలు వాడితో తమను విప్పి చెప్పలేక పోయాను నేను

"పోస్టు గ్రాడ్యుయేటువైతే బాగుండేది గా" నేను చేస్తున్న కాలయాపనకు మంచి మార్గం చూపించాడు

* * *

ప్రతి రోజుకు కాలం మారిపోతుంది రోజుల్లా అడుగులు వేసుకుంటూ కాలం తన దారిన తాను నడిచిపోతూనే వుంది నేను కాలేజి వదిలిన రోజుల్లో జన్మించిన పిల్లలు బడికి వెళ్ళే వయసుకు వచ్చారు నాతో చదివిన ప్రతివాడు ఎక్కడో ఒక చోట ఎదో నౌకరీ చేస్తూ జీవిస్తున్నారు. యిద్దరు పై చదువుల పూర్తి చేసి పి హెచ్ డి. కోసం కృషిచేస్తున్నారు రవీంద్రగాడు లాయరుగా స్థిరపడిపోయాడు. రమేశం సినిమాల్లో చిల్లరవేషాలు వేస్తున్నాడు కీచుగొంతుతో కాలేజ వేదికమీద పాటలు పాడిన మాధవరావు యిప్పుడు రేడియోలో విపరీతంగా కార్యక్రమాలిస్తున్నాడు నేను ఆ మధ్య ఒకటిరెండు తాత్కాలిక ఉద్యోగాలు సంపాదించినా అదృష్టానికి బేకులు పడటంతో అవికూడా పీడాకలిచ్చిపోయాక మళ్ళీ ఒంటరిగా నిరుద్యోగిగానే మిగిలిపోయాను. యిదిలావుండగా యీ మధ్య నాన్నగారి ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది

"రాజారావుకి కుతురు వుద్దండల" వాడే చెప్పాడు

నేను కాసేపు ఆశ్చర్యపోయాను "నీకెలా తెలుసు?" పెళ్ళి బహాటాలతో జీవనయాత్రసాగిస్తున్న పిడికి స్నేహితుడికి కూతురు కలిగిందని ఎలా తెలిసిందోనని అడిగేశాను

"నిన్ననే ఉత్తరం వచ్చింది" పార్వతీశం జవాబు

"వెంకటేశానికి పెళ్ళి కుదిరిందట మొన్న ఆలస్యం అయి పెళ్ళవ్వడం చేసాడు." బాలా నీవిటి తనే అన్నాడు.

"తెలిసింది" ఏ భావంగానే జవాబిచ్చాను. "పరిస్థితి పెళ్ళి కిపిలి" వాడి సమాధానం తలతిప్పకుండా వుంటుందని తెలిసి కూడా అడిగాను

ఒకసారి నన్ను ఏగాడగాడు సైడు. ఆ తరువాత మెల్లగా చప్పుకిస్తూ "లలిత కూడా తొందరపడ్డాడు" నేనే అడ్డంగా యిబ్బందులు పడటంవల్ల అయిదా చేసుకున్నాను"

నేను నిజంగా ఆశ్చర్యపోయాను పార్వతీశం యింతవరకు ఆడక యిబ్బందులనే మాటనే ఎరగడు. వాడు చేసే వడగిరి పెరుగుతున్నా పెడబాళ్ళు పెడ్డించిపెట్టి పోయిన ఆస్తిని అనుభవిస్తూ జీతాన్ని డబ్బు బ్బుంది అనేటంత ఆ పెద్ద దూరంలో ఉంటేవాడు. నే పితులకు పిత్రార్జితం నేసిమాలకు వాడు విరిగా కర్చు పెట్టేవాడు మేనమామ ఆమాయిపీలో డబ్బు పెగిలిపోతు నే పెండని చప్పేవాడి ఆపదలో ఆన్నవాని అదకోవడం లాంటి మంచి కార్యాలు ఎన్నో చేశాడు. చదువుకునే రోజుల్లోనే ప్రతిరోజు పాతికి బబుల్ పెట్టుకుని తిరిగిన పార్వతీశమేనా యీ మాట అంటున్నది? అనిపించింది.

"నువ్వు ఆశ్చర్య పోతావని నాకు తెలుసు లలితకు యీ మధ్యనే కొన్ని నగలు చేయించాను పదివేల వరకు ఖర్చు యింది. మామయ్య నేను దుబారా చేస్తున్నానని డబ్బు యివ్వటం మానేశాడు. అందుకోసం కోర్టు వరకు వెళ్ళేను కేసు విచారణలో వుంది."

పార్వతీశం నోటిలో నుంచి వచ్చే ప్రతి మాటా నన్ను ఆశ్చర్యంలో ముంచివేస్తూ తల తిరిగి పోయేట్టు చేసింది. ఆశ్చర్యంలో నుంచితేరుకునేసరికి వాడిపైవెగటు కలిగింది.

"మామయ్యతో కేసేమిటి?" అన్నాను.

"లలితతో సంబంధం తెంచుకోమన్నారు ఎవరినో అమ్మాయిని చూసిపెళ్ళి చేస్తానని, వివాహం తరువాత అస్తి నాకు అప్పగిస్తానని అన్నారు. నేను పెళ్ళి చేసుకోడానికి సిద్ధమే కానీ ఆయన లలితను వదనటం నాకు నచ్చలేదు. అమె నాకేదో మందు పెట్టిందని అందుకే నేనడబ్బంతా ఆమెకు తగలెడుతున్నానని యింకానీమో తిట్టి పోశారు. ఆయనకు ఎదురు తిరిగాను "ఇహనుంచి చిల్లి గవ్వకూడాయివ్వను. వెళ్ళి నీకు దిక్కున్న చోట చెప్పుకో అన్నారు, ఆయన బాగ్దాదికి దెప్పిపొడువు మాటలకు నేను వేగలేక కోర్టుకు వెళ్ళాల్సి వచ్చింది." పార్వతీశం కాసేపు ఆగాడు.

"ఎందరినో నాశనం చేశావురాఅందుకే ఆ ఉసురు నిన్ను లలిత రూపంలో పేర్మిస్తోంది. కన్నెపిల్లలను తొడుకునే గుర్తులా మార్చిన నువ్వు లలితను యీ నాలుగేళ్ళ నుంచి ఎందుకు వదులుకోలేకపోతున్నావో అమెలోని ఏ నుగుణం నిన్ను ఆ కట్టుకుందో తెలీడంలేదు" నాలో నిండిన అక్కసునంతా కక్కేశాను

"ఒరే సదానందం, అసలు ప్రేమంటే ఏమిటో లలిత దగ్గరే నేర్చుకున్నాను. లలితలాంటి అమ్మాయి నాకు మొదలే దొరికివుంటే వరే పిల్లమొహం చుసేవాడిని కాదు. ఏ అమ్మాయి మొహంచూసే అవసరంకూడా నాకు కలిగేదికాదు. ఆమెను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను ఆమె చెడిపోయిందని ప్రపంచమంతా ఎకమయి గీపెట్టినా నేను వినివించుకోను ఆమె గత జీవితంతో నాకేమీ ప్రమేయంలేదు. త్వరలో యిద్దరం పెళ్ళిచేసుకుంటాము. ఏ మామయ్య అడ్డువస్తాడో నా ఆస్తిని వాకిలా అప్పగించడో అదీ చూస్తాను" వెర్రి ఆవేశంతో వూగిపోయాడు

వాడి మేనమామగారన్నది నిజమేనని పించింది లలిత పీడికేదో మందువేసి పుంటుందని నిశ్చయించుకున్నాను. పుష్పుల్లో, పెట్టి పెంచిన మేనమామనే ఖరీదించాడంటే తుశేమకుకోజాలి? ఒక్క ఆడదాని పట్ల వ్యామోహంతో తమవాళ్ళందరినీ వదిలి ఎందుకు దూరమవుతానంటాడు?

"పెళ్ళి దైవసాన్నిధ్యంలోనే కుదురుతుందని అందూండే వాడిని: అది నిజమని లలితను పెళ్ళిచేసుకునే రుజువు చేస్తాను" వాడేమంటున్నాడో నాకు అర్థం కాలేదు

ఎర్రగా కందిపోయిన మొహాన్ని తిప్పుకుని వస్తానంటూ వెళ్ళిపోయాడు

రెండు నెలలు గడువకముందే మా నాన్నగారు పోయారు ఆయన పోయిందగ్గర్నుంచి ఎవరెవరివేలేని బాధ్యతలు నా నెత్తిన పడ్డాయి. అమ్మ శోకదేవతలా మారిపోయింది బంధువులంతా ఆమెను సముదాయించి బాధ్యతలు సక్రమంగా నిర్వహించవని నాకు సలహాలిచ్చి కర్మకాండ ముగిసిపోయాక ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు

నేను ప్రతిపనీ ఎంతో జాగ్రతగా చేయాల్సివచ్చింది. నాన్నగారి యిన్సూరెన్సు డబ్బుకోసం యిన్సూరెన్సు కంపనీ వెంటపడితిరుగుతుండటంలేత పార్వతీశం సంగతి పట్టించుకోలేకపోయాను నాన్నగార్కొచ్చిన డబ్బుతో వ్యాపారంపెటమని నాకు చాలా మంది సలహాలిచ్చారు ఈ ఉద్యోగాలకు కాలికి బలపం కట్టుకుతిరిగే కంటే వ్యాపారమే మేలనిపించింది వ్యాపారంకోసం కావలసిన ఏర్పాట్లు చేసుకోవడం మొదలుపెట్టాను

ఇన్సూరెన్సువల్ల వచ్చిన డబ్బు తెచ్చి యింట్లో అమ్మగారి కిప్పగించి కాపీకోసం ఎదురుచూస్తూ వరండాలో కూర్చున్నాను

ఇంటిలో పార్వతీశం హడావుడిగా వచ్చాడు. వాడి హడావుడికంటె వాడి నోట్లోంచి వినవస్తున్న మాటనే నన్ను ఏదాంతుడినిచేసింది పార్వతీశంతో నేడు మన్నోమ్యగవాలు బయటే చూసాను కాని, లాగటం అనేది చుదివ యిదే మొదటిసారి వాడి పతనానికి కారణం కొంత వుహించగలిగాను యీ మధ్యని లలిత లేచిపోయిందని తెలిసింది

"నాకు పైదరాబాదుకు బదిలీ చేశారు మామయ్య గార్ని కూడ వెంటతీసుకువెళ్తున్నాను ఆయనతో రాజీ పడిపోయాను పార్వతీశం ఎదో చెప్పుకు పోతున్నాడు

"మరి లలిత" అన్నాను

"ఆ సంగతి మరి నన్నడగకు నేను మామయ్య ఒక ఒప్పందానికి కుదిరాము ఆయనకు పిల్లలెర్లేగాబట్టి హైదరాబాదు అనాథాశ్రమంలోంచి ఒక పిల్లాడిని తీసుకుని వెంటే ఆయన అన్నట్లుగా వాడిపేరు రాసేస్తారు. నేను యిహ పెళ్ళి చేసుకోలేను అని గురించి వేసే గీడవ చేయను వా అనుభవమే నాకు పాఠం నేర్పింది జరిగిన పమదాలకు గుర్తుగా యీ వ్యసనం నేను వదలకోలేను" వచ్చినంత హడావిడిగానే వెళ్ళిపోయాడు

నేను పిల్లస్కూల్వాడు పనివించుకోలేదు వాడు కూర్చుని వెళ్ళిన కుర్చీలో ఒక కాగితంవుండటం చూసి నేను దాన్ని తీసి లోపల తీసుకున్నాను పార్వతీశానికి వచ్చిందే. మొహమాటంగానే కవరు విప్పి చూశాను.

"డియర్ పార్వతీశం!" నేను ఎందరినో మగాళ్ళను చూశాను. ఎందరినో ప్రేమించాను. నీలాంటి లాక్షనుడిని మాత్రం నే చెప్పకూ చూడలేదు రాక్షసత్వం అంటే నాకసహ్యం నేను మంచి దాన్ని కాని మట నిజమే. అరిటాకు వంటి ఆడపిల్లల జీవితాలతో చెలగాట మాడే నీతో నాలుగు సంవత్సరాలు ప్రేమ సాగించాను నన్ను విడిచి బ్రతుకలేనంత నీతికి నిన్ను దిగజార్చాను. నన్ను పెళ్ళి చేసుకోడానికిక్కూడ నిన్ను నుముఖున్ని చేశాను కాని, ప్రతి స్త్రీ తన భర్త ధనవంతుడు గొప్పవాడు కావాలని, మంచి పలుకుబడి గలవాడై వుండాలని అనిస్తుంది నేను అదే ఆశించాను. యిప్పుడు నేను "మిలటరీ డాక్టరు"కు భార్యను ఆయన లక్షల ఆస్తికి యజమాని పెద్ద పలుకుబడిగల ఉద్యోగం ఎప్పుడూపార్టీలు దినిష్టన్లు ఆయనకు ఆనందాన్ని కలిగిస్తుంటాయి నీవు వందలు కర్చు చేయగల బోట ఆయన వెయ్యి కర్చు చెస్తాడు కారు బంగాళా నౌకర్లు నన్ను స్వర్గంలో వున్నట్టుగా భ్రమింప చేస్తున్నాయి. సంఘంలో నాకు డాక్టరుగారి భార్య గా గౌరవం లభించింది మా అమ్మగారికి ఆయనే వైద్యం చేస్తున్నారు నీ అనుభవంలో ప్రతి అమ్మాయి ని న్ను ఎలాంటి బాధకు గురిచేయకుండా అన్ని బాధలు వాళ్ళే అనుభవించి వెళ్ళిపోయారు కాని, నేను వారి తరపున నిన్ను దెబ్బతీశాను. ప్రతీకార వాంఛ మొదట నాలో కూడలేదు తర్వాతనే నీవు ఆడపిల్లల జీవితాలతో ఆటలాడి నువ్వు సాధించిన తిమయాలను తెలిశాకనే నీ మీద గట్టి దెబ్బ తగిలి పోని ముద్రవేసి పొవాలనుకున్నాను. ఇంకో ముఖ్య విషయం. నీ వలన కరుణకు కలిగిన పిల్లాడు హైదరాబాదు అనాథాశ్రమంలో ఉన్నాడు కరుణను పోలిన పోలికలుంటాయి పేరు విజయసారథి, నేను కలిగించిన గాయంవల్లనైనా వెళ్ళి ఆ కుర్రవాడిని తెచ్చుకుంటావని ఆశిస్తాను. గృహిణిగా జీవిస్తున్న వాడి తల్లి తన మొదటి సంతానం కోసం ఎంత బాధపడి ఉంటుందో నీకు తెలియటం కష్టం నీ జీవితం మళువు తిరగాలి: మంచీ చెడూ తెలుసుకుని మసులుకుంటావని అనుకుంటాను నీవు బ్రతికిన రెండు ఉత్తరాలు, చేరాయి, ఇంక ఉత్తరాలు రాయవద్దు;- మళ్ళీ ఉత్తరం వ్రాయ ప్రయత్నం చేసినా దానిని చదవకుండా చించేస్తాను.

ఉత్తరంవల్ల పార్వతీశంగూర్చి అన్ని అర్థం చేసుకోగలిగాను కరుణ కొడుకు హైద్రాబాద్ అనాథాశ్రమంలో ఉన్నాడా? కరుణ మరొకరి భాగస్వామినిగా జీవిస్తుందా? ఏమో! వాళ్ళనాన్నగారు బదిలీ అవడంతో వాళ్ళ గూర్చి నాకేమి తెలియదు పార్వతీశం హైద్రాబాద్ వెళ్ళి తన కొడుకుని స్వీకరిస్తాడన్నమాట కాని, భాగుడుమాత్రం మరువలేడేమో!

జీవితం ఎటూగాకుండా వ తన మై పోయిన లలిత యింతటి ఉన్నతస్థితికి వెళ్ళిందంటే నిజంగా గొప్ప విషయం.

మా తాతగారు నా చిన్నతనంలో తన స్నేహితులతో బంధువులతో మాట్లాడే కొన్ని సందర్భాలలో అనేవారు "ఆడదిబెడి అందలమెక్కింది మగాడు బెడి కట్టెలు మోశాడు" అంటూ ఉండేవారు మా తాతగారు

తాతగారూ, ఏ లోకంలో ఉన్నారో గాని, నా గుండెలోని మాటలు మీకు తప్పకుండా విన్పిస్తాయి

కవి పరిచయము:

"కవిరత్న" నీలా జంగయ్య

శ్రీకటి తెరలను జించి ప్రకాశించు
నక్షత్ర మా కవినాకు ప్రతిభ.
జ్ఞాలంతమలమి విశాంతి గానకయాడు
నుదతి పీచులు కవియూ హరిల్లె.
నొకసారి జగమునన్ ప్రకటితమ్మై వెల్గు
మేఘ మోహన కవి మిత్ర నూక్తి.
యెంతగా మున్గినసంతు జిక్కగనీని
రత్నాకరము కవిరాజు గుండె.
మూడు లోకమ్ములన్ ఝట్టుముట్టి వచ్చి
వెడలు త్రిపథగ నుకవి కవిత్వధార
రేఖవలు లోకమంతకు తోరణావ
సోమనూర్యులు కవివరుచూడ్కులవని
నుకవి లక్షణము, మహత్త్వమునుగ్గడించుచు "మహాకవి శిరోమణి" శ్రీ బాసవామలై వరదాచార్యులు తమ పోతన చరిత్రములో లిఖించినట్లుగా "నుకవి" కవితా వ్యవసాయమునందు మిక్కిలి కృషి నల్పి, లోకకళ్యాణార్థమై తన జీవనమును ధారవోసి, మేధస్సును హవిస్సుగానొనర్చి కవితాయజ్ఞమొనర్చి, సన్మార్గదర్శకుడై కలకాలమునిలలో శాశ్వత కీర్తికాయుడై విరాజిల్లవలయునుగదా! అట్టి సుకవులలో నొకరనదగు "కవిరత్న" శ్రీ నీలా జంగయ్యగారు ఆ విరళ కృషి నల్పుచు ననేక అమూల్య కావ్యరత్నములను సమకూర్చి భారతదేవికి కంఠహారముగానిడిరి.

వీరు నలగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోగల "ఇదిమపల్లె" గ్రామ వాస్తవ్యులు వైశ్యకులాలంకారులు. శ్రీమతి రామలమ్మ, శ్రీ రాజయ్య గుప్తలకు వీరు సుపుత్రులుగా 1929 సంవత్సరంలో జననమొందిన వీరు దోమకొండ జనతా కళాశాలలో విద్యనభ్యసించు తరుణముననే కవితారాధనమొనర్చిరి. అత్రతి "అభినవ పోతన"

శ్రీ వరదాచార్యులవారి సన్నిధిలో కవితో వదేశములనువిని కళాసౌందర్యారాధన మొనర్చు పోతి జగత్తులోనికి ప్రవేశించి అనర్గళమైన కృతి రత్నములను వెలయించిరి చిఱుత పాయమునందు ననే" బాల గీతాంజలి" యను చక్కని సీతులతోగల 134 ఆట వెలదులుగల కావ్యమును 1966లో రచించిరి.

"అగ్నియనిన నొకటె అంగారుయన నొకటె
రాముడతడె మరి రహీమతండె
అక్షరములె వేఱు అర్థంబులొకటిరా
వినరి తెలుగు బాలు! వినుతశీల!"

"వినుడ మానవులకు ప్రాణమెంతియ తీపి భావలందు తెలుగుభాష తీపి కళల యందు కావ్యకవయెంతొకడు తీపి వినర తెలుగుబాలు! వినుతశీల!" వంటి మధుర శైలి ప్రసన్నభావనలకి గల మకుటాలు మకుటములివి పదునాలు పత్పరములలో బాయమునందే వీరిని కవితా కన్య వలచినదంటే. పురాకృత సుకృతి విశేషమే యనకదప్పదుగదా!

1966లోననే "ఆవేదన" యను ఖండకావ్యమును వ్రాసి ఆ ఖండయశస్సంద్రికలతో విరాజిల్లిరి.

"గర్వ భూషితులైయున్న కవులకన్న
వినయ మెప్పారు పామర జనులె మిన్న
అర్థకాఠిన్యమైన కావ్యంబు కన్న
జానపదగీత మాలికలొను మిన్న."

చిన్న వయస్సునినంతటి కవిత్వ పటుత్వము నలవరచుకొని "సనాథ" యను మహా కావ్యమును ప్రణీత మొనర్చిదనవి

మామిండ్ల రామగౌడు

ప్రతిజ్ఞయొనర్చి, భవిష్యదభ్యుదయమునకు బంగాడుబాటమలచుకొని నిర్విరామముగా గమ్యమునకు పయనించుచున్నారు.

"శశిమౌళి! నన్నుదయజూడ "సనాథ" మహాకవిత్వమింపలరి రచించి నీవద నమర్పణజేయ ప్రతిజ్ఞ చేసెదన్" అన్నారు.

తదనంతరము తెలుగుభాషా పాండిత్యమును నిమ్ము ప్రార్థించుకొనుచు, బి ఓ. ఎల్; మరియు ఎమ్ ఓ.ఎల్; పరీక్షలు వ్రాసగి పట్టభద్రులైరి ప్రస్తుతము దేవరకొండ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర భాషా పండితులుగానుద్యోగము చేయుచున్నారు. 1967లో దేవరకొండలోగల నింకొక కవివరుడైన శ్రీ అమృతుల్లాయనునతనితో గలిసి "విప్లవస్వరాలు" యను ఖండకావ్యమును ప్రచురించిరి కన్యా విక్రయము నతి దైన్యమునా నందు వర్ణించిరి

ఒకడు నే దేశనాయకుడంచు పచ్చని
కారపురమ్ముల మంట గల్పనెంచు.
ఒకడు నే యూరికంతయు పెద్దనని కూడ
గట్టు నాల్మగల నేర్పెట్టజూచు
ఒకడు నే తేనెపూడకవోలె నటియింతు
నని లోకమసి పుక్కిటను బిగించు
ఒకడు నే నైదూళ్ళ యెకిపీడుననిపేద
యింటి వాసమ్ముల మంటగూల్చు
ఒకడు తక్తుండననుచు. వేరొకడు గురుని
పేషముల దాల్చియిల్లిల్లు వెదకి వెదకి
పట్టవగలైన కన్నముల్ బెట్టవెంచు.
యిట్టిలోకాన జీవితంబెట్లు నడచు

శ్రీ వేంకటేశ్వర కాదా నిలయము యను ప్రచురణ సంస్థను స్థాపించుకొని తద్వారా తను కావ్యముల నన్నియు ముద్రించుకొనుచున్నారు

1969లో "మహా ప్రపంచము" యను నొక విచిత కావ్యమును పద్యగేయవచన కవితలతో గూర్చిరి. ఇయ్యది శ్రీశ్రీ మహాప్రస్థానగర్జనమునకు ప్రతిధ్వని యనవచ్చును" మరోప్రపంచము మరో ప్రపంచమని శ్రీశ్రీ త్రాయగా అందులకు వీరిట్లనుచున్నారు.

"ఇదె ప్రపంచ నినాదమునాది
మరో ప్రపంచమునకు సమాధి
"మహా ప్రపంచ మహత్త్వమనాది"

దీనిలో పద్య కవితలోని క్రమతను గమనింపుడు "ఆ మనియేగుదెంచె, కుసుమాంగన చిర్నగవుల్ మనించె, శామామజి పాంబుగ్గలమమంమమాననబువ్వ తిల్లగా తుమి చిగిర్చె కామినుల పోలిక యందముఱింద, వేవవూలేమలు మావి గుమ్మలు పరిమళమారుత శోభగూర్చగన్, కోయిల గొంతులో కొనరికూజితములో వినవచ్చె, మంజుల ప్యాయమనోజ్ఞ సుస్వరవి వంచి వినాద వికస్వరార్భటులే యెదమొనులెత్త భళిరే! మధుమానము పాటబాడె నేమో! యిక మానవాళిమది పొంగ కవుల్

(మిగతా 6వ పేజీలో)

అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, కెలుకులు, కండరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాగా ఉన్న కోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాలనుంచి ఇంటింటి దీవెనపై పెరుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అలాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న తళ్ళాలలోనూ కొనుక్కోవచ్చు.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-5981



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, వైజాగ్, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంట్లు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
కుంభకోణం - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.

ఏవిధంగాచూసినా అత్యుత్తమమైన సైకిల్! నార్టన్

దాని నిర్మాణం ఎంత అందంగా, దృఢంగా, సక్రమంగా వుందో చూడండి. దాని వేగాన్ని పరిశీలించారా? ఏ సైకిల్ కూడా దాని వేగంతో రోడ్ మీద వెళ్ళలేదు. దాని ఖరీదును కూడా గుర్తించండి; ప్రపంచములో ఎక్కడైనా, సైకిళ్లలో అది అత్యధిక విలువ గల సైకిల్!

సైకిళ్లలో ఉత్తమమైనది—ధర ఎంతో సరసమైనది!

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250, వర్లీ బొంబాయి-25.

SOBHAGYA-HC-9A TL